# సాహితీ స్రవంతి

అక్టోబర్-డిసెంబర్, 2010 సి.పి. బ్రౌన్ అకాడమి ₹ 20

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో! బంగారు బతుకమ్మ ఉయ్యాలో!



### ఈ సంచికలో...


- బతుకమ్మ-తీజ్ ప్రదర్శనలు-నాడు-నేడు ... డా॥ సూర్యాధనంజయ్
- మా మేస్టారు : ప్రజ్ఞానిధి తాత కృష్ణమూర్తిగారు ... డా॥ వదలి
- పంజరం (కథా కస్తూరి) ... అమరేంద్ర
- కవిబ్రహ్మ తిక్కన ... నాగళ్ల గురుప్రసాదరావు
- పి.పి.సి. జోషిగారితో 'ముఖాముఖి' ... డి. సుజాతాదేవి
- ఆధునిక భాషగా తెలుగు ... డా॥ భద్రిరాజు కృష్ణమూర్తి

# సాహితీ స్రవంతి

సాహిత్య పత్రిక

సంపుటి : 2 సంచిక : 4

అక్టోబర్- డిసెంబర్, 2010

గౌరవసంపాదకులు

శ్రీరమణ



## సలహా మండలి

ఆచార్య చేకూరి రామారావు

డా॥ అక్కిరాజు రమాపతిరావు

ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి

శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి

ఆచార్య జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

శ్రీ మల్లాది హనుమంతరావు



## చందా

| | | |
|---|---|---|
| ❖ విడి ప్రతి | | : ₹ 20 / US $ 6 |
| ❖ సంవత్సర చందా (కొరియర్ చార్జీలతో) | 1 సం॥ | : ₹ 180 / US $ 30 |
| | 2 సం॥ | : ₹ 350 / US $ 57 |
| | 3 సం॥ | : ₹ 500 / US $ 80 |

చందా ఎం.ఒ/డిడి ద్వారా పంపవచ్చు. చిరునామా: సి.పి. బ్రౌన్ అకాడమి, 53, నాగార్జున హిల్స్, పంజగుట్ట, హైదరాబాద్ – 500 082.
ఫోన్ : 040-23423188

Edited, Printed and Published by
H. Sitaram on behalf of
C.P. Brown Academy,
53, Nagarjuna Hills, Punjagutta,
Hyderabad-500 082, India.
Printed at ICIT Software Centre Private Ltd.
Plot No. 165 & 166(P), Phase-V, IDA,
Jeedimetla, Hyderabad - 500055, India.


## పత్రం పుష్పం

**చూ**స్తుండగానే నూతన సహస్రాబ్దిలో తొలిదశాబ్దిని పూర్తి చేసుకోబోతున్నాం. ఒక్కసారి యీ మజిలీలో నిలబడి వెనక్కి తిరిగి చూసుకోవడంలో తప్పులేదు. వివిధ రంగాలను పరామర్శించుకోవలసిన సమయం, సందర్భం యిది. నైతిక విలువలు యితర మర్యాదల గురించి చర్చించే సావకాశం లేదు. సాహసమూ లేదు.

కళ, సంస్కృతి, సాహితి రంగాలను విహంగ వీక్షణం చేయవచ్చు. పత్రికలపై యితర ప్రసార మాధ్యమాలపై ఒక్కక్షణం దృష్టి పెట్టవచ్చు. శ్రీకృష్ణదేవరాయల వారి పట్టాభిషేక పంచశతాబ్ది వుత్సవాలను జరుపుకున్నాం. "చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా, గతమెంతో ఘనకీర్తి కలవాడా" అన్న వేములపల్లి శ్రీకృష్ణ మాటలు అక్షర సత్యాలు. గతమే గాని వర్తమానం కనిపించడం లేదు. భవిష్యత్తు మీద ఆశకు అవకాశమూ లేదు. అభ్యుదయం శ్రీశ్రీ దగ్గరే ఆగింది. విప్లవ సాహిత్యం శ్రీశ్రీ నుంచి కొనసాగి, కొనతేలి, ప్రస్తుతం పదునుపెట్టే ఆకురాయి కోసం చూస్తున్నట్టుంది. తెలుగు జాతికే అబ్బిన పౌరాణిక నాటకం "అదిగో ద్వారక..." దగ్గరే వుండిపోయింది. సంప్రదాయపు పట్టు వుత్తరీయాలు కప్పుకున్న పలు సాహిత్యశాఖలు విశ్వనాథ తర్వాత కొత్తచిగుళ్లు తొడగలేదు. కందచక్కెర లాంటి తెలుగుపద్యం జాషువ తరువాత సాంద్రతని కోల్పోయింది. వీటన్నిటికీ కారణాలున్నాయి. జీవనశైలిలో ఆలోచనా సరళిలో వచ్చిన మార్పులు ఒక కారణమైతే, పూర్తిగా వ్యాపార సంస్కృతిని ఆవరించడం మరో బలమైన కారణం. ప్రతి అంశాన్నీ రూపాయల్లోకి అనువదించుకోవడం మారిన కాలంలో అనివార్యమైంది. అపురూపమైన జానపద కళారూపాలు శాంపిల్‌గా కూడా మిగలకుండా పోయాయి.

కారణంం ఏమిటో గాని, 1890 దశకంలో ప్రపంచం మొత్తం మీద అత్యధిక సంఖ్యలో ప్రతిభామూర్తులు పుట్టారట! విశాఖ నుంచి వెళ్లిన డాక్టర్ గూటాల కృష్ణమూర్తి లండన్‌లో యిదే అంశం మీద కూలంకషంగా పరిశోధన చేశారు. ఇంకా చేస్తునే వున్నారు. దాదాపు పాతిక, ముప్ఫై దేశాలలో 1890 దశకంలో జన్మించిన మేధావుల వివరాలను సమగ్రంగా సేకరించారు. ఇప్పటికీ అక్కడే వుంటూ ఎయిటీన్ నైన్‌టీస్ క్లబ్‌ని నెలకొల్పారు. తెలుగులో కూడా ఎందరో మహానుభావులు ఆ దశాబ్దిలోనే పుట్టారు. తెలుగుజాతి గర్వంగా చెప్పుకునే కన్యాశుల్కం నాటకం కూడా అప్పుడే పుట్టింది. గడచిన రెండు మూడు సంవత్సరాలలో ఒక పదిమంది జాతిరత్నాల శతజయంతులను జరుపుకున్నాం. ముప్ఫై, ముప్ఫై అయిదేళ్ళ క్రితం వరకూ పలుకు నేర్చినవారంతా, మనం రాయకపోతే యీ జాతికి దిశా నిర్దేశమెవరిస్తారని తపన పడ్డారు. అది వారి బాధ్యత అనుకుని, లాభ నష్టాలని తల్చుకోలేదు. ముత్యాల పంటలు పండాయి. కాసులు కురిపించేదే విద్య, అదే వృత్తి వ్యాపకం కావాలనే గట్టి విశ్వాసం కలిగాక యీ ఎక్స్‌ట్రాలని పూర్తిగా పక్కన పెట్టారు. ఇంట్లో పుస్తకాలకి చిన్న బీరువాకి చోటు యివ్వని సంస్కృతి నడుస్తోంది. ఈ తరం పిల్లలకి లైబ్రరీ అంటే కొత్తమాట. కెరియర్ చాలా ముఖ్యమైనదే. మానవత, సంస్కృతి, మనోవికాసాలకు లలితకళలు ఆరోగ్యకరమైన పోషకాలనే సత్యాన్ని విస్మరించకూడదు. మనిషి యంత్రంగా మారిన తరుణంలో సాహిత్యం, కళలు కందెనలా పనిచేస్తాయి. యంత్రాన్ని నాలుగు కాలాలపాటు సౌమ్యంగా పని చేయించడంతో బాటు అరుగుదల నుంచి కాపాడతాయి. మా వంతు కృషిగా మేము, **సాహితీ స్రవంతిని 2011 జనవరి నుంచి ద్వైమాస పత్రికగా** తీసుకువస్తాం.

శ్రీరమణ

సాహితీ స్రవంతి

## వచ్చే సంచికలో ......

- తెలంగాణ నవలలు-తెలియని చరిత్ర ... ముదిగంటి సుజాతారెడ్డి
- అభిధ (కథ) ... ఉషశ్రీ
- తెలుగు కవయిత్రుల కవిత్వం-ఆనాటి స్త్రీల సామాజిక స్థితిగతుల చిత్రణ ... డా॥ మాదిరాజు కనకదుర్గ

ఇంకా యితర శీర్షికలు.



C.P. Brown ACADEMY

## తరంగాలు ................


| | |
|---|---|
| ❖ పత్రం పుష్పం | |
| ❖ లేఖాస్రవంతి | 5 |
| ❖ బతుకమ్మ - తీజ్ ప్రదర్శనలు - నాడు - నేడు ... డా॥ సూర్యాధనంజయ్ | 6 |
| ❖ మా మేస్టారు : ప్రజ్ఞానిధి తాత కృష్ణమూర్తిగారు ... డా॥ వదలి మందేశ్వరరావు | 9 |
| ❖ నైఘంటిక నిర్మాణ శిల్పి ఆచార్య జి.యన్.రెడ్డి ... డా॥ టి.రామప్రసాద్‌రెడ్డి | 14 |
| ❖ ఆరుద్రకి నచ్చిన పద్యాలు ... సం॥ | 20 |
| ❖ కవిబ్రహ్మ తిక్కన ... నాగళ్ల గురుప్రసాదరావు | 21 |
| ❖ పంజరం (కథా కస్తూరి) ... అమరేంద్ర | 31 |
| ❖ రాయలమ్మ (నవపారిజాతం) ... ఎస్. మునిసుందరం | 36 |
| ❖ పి.పి.సి. జోషిగారితో 'ముఖాముఖి' ... డి. సుజాతాదేవి | 43 |
| ❖ రెండువైపులా వెలిగే కొవ్వొత్తి శ్రీశ్రీ! ... మందలపర్తి కిషోర్ | 49 |
| ❖ ఆధునికభాషగా తెలుగు ... డా॥ భద్రిరాజు కృష్ణమూర్తి | 53 |
| ❖ కష్టజీవుల శ్రమోపశమన గీతాలు ... డా॥ ఆవంత్స సోమసుందర్ | 58 |
| ❖ వేదగణితము ... మల్లాది నరసింహమూర్తి | 62 |
| ❖ దులుపు బూజు (అలనాటి కవిత) ... శ్రీరంగం నారాయణబాబు | 64 |
| ❖ పంచాంగం ... ఆచార్య కె.డి. అభయంకర్ | 65 |
| ❖ చెరువు సంస్కృతి (కొత్త కవిత) ... ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి | 71 |
| ❖ సమీక్షా స్రవంతి | 72 |
| ❖ పద్య స్రవంతి | 75 |



'సాహితీ స్రవంతి'లో ప్రచురించిన రచనలు ఆయా రచయితల అభిప్రాయాలు మాత్రమే. సి.పి. బ్రౌన్ అకాడమి వాటితో ఏకీభవించనవసరం లేదు.



**సాహితీ స్రవంతి**
సి.పి. బ్రౌన్ అకాడమి,
53, నాగార్జున హిల్స్, పంజగుట్ట,
హైదరాబాద్ - 500 082. (ఇండియా)